
# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 24 ఆగస్టు , 2026 | పేజీలు :5

**నిఖార్సైన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయాం**

# యూనిఫారాల కుట్టింపుతో మహిళలకు ఉపాధి

**విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు★ 658 మంది మహిళా టైలర్లకు రూ.1.27 కోట్లకుపైగా ఆదాయం★ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 1.69 లక్షల యూనిఫారాల కుట్టింపు ★మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న జిల్లా యంత్రాంగం**



**ప్రజాపక్షం/నల్లగొండ:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించేలా నల్లగొండ జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది.విద్యార్థుల యూనిఫారాల కుట్టింపు బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా టైలర్లకు అప్పగించడంతో వారికి చేతినిండా పని,గణనీయమైన ఆదాయం లభిస్తోంది. ఒక వైపు విద్యార్థుల అవసరాలు తీరుతుండగా మరోవైపు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే అవకాశం కలుగుతోంది. జిల్లాలోని 1,045 ప్రభుత్వ పాఠశాలల్లో 51,739 మంది విద్యార్థులకు యూనిఫారాలు అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 48,795 మంది విద్యార్థులకు సరిపడా వస్త్రం చేరింది. ఇందులో 35,909 యూనిఫారాల కుట్టింపు పూర్తి కాగా.. 30,432 యూనిఫారాలు ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేశారు. మిగిలిన యూనిఫారాల కుట్టింపు, పంపిణీ ప్రక్రియను ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

### మహిళల చేతుల్లోకి కుట్టు పనులు

విద్యార్థుల యూనిఫారాల కుట్టింపును గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి మహిళా టైలర్లకు అప్పగించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. టైలర్లు నేరుగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల కొలతలు తీసుకుని యూనిఫారాలు కుట్టిస్తున్నారు. దీంతో మహిళలకు స్థానికంగానే ఉపాధి లభించడంతో పాటు వారి కుటుంబ ఆదాయానికి అదనపు చేయూత అందుతోంది.యూనిఫారం విద్యార్థికి సరిగ్గా సరిపోయేలా ప్రతి పాఠశాలలో ఒక ఎస్‌హెచ్‌జి మహిళా టైలర్‌ను ఆల్టరేషన్ కోసం అందుబాటులో ఉంచారు. దీంతో కొలతల్లో చిన్నపాటి తేడాలు ఉన్నా అక్కడికక్కడే సరిచేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన దుస్తులను అందిస్తున్నారు.

తరువాయి 2లో

## ప్రమాదాలకు నిలయాలు... రసాయన పరిశ్రమలు



వివరాలు మెయిన్‌లో

## యువత వ్యాపార రంగంలో రాణించి స్వావలంబన సాధించాలి :విప్ వీరేశం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వావలంబన సాధించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల ,నార్కట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్‌ను శనివారం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.కొత్త వ్యాపారాలు స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ రెడ్డి,సామ కొండల్ రెడ్డి,దొ ండ రమేష్,గడ్డం పశుపతి,మాదాసు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండను అందమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



వివరాలు మెయిన్‌లో

## గంధమల్లలో కరెంటు షాక్‌తో ఆవు మృతి

ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో ప్రమాద వశాత్తు కరెంటు షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. గంధమల్ల గ్రామానికి చెందిన జూపల్లి బాలస్వామి తన వ్యవసాయ పొలం వద్ద కరెంటు షాక్‌తో మృతి చెందిందని,తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. సుమారు లక్ష రూపాయల విలువ గల ఆవు మరణించడం బాధాకరమని,కుటుంబసభ్యులను ఓదార్చా రు.

## ఇబ్రహీం మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు

ప్రజాపక్షం/రామన్నపేట :రామన్నపేట ఆంధ్ర జ్యోతి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇబ్రహీంతో నాకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని సిపిఐ(ఎం) పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆదివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు.ఇబ్రహీం అనారోగ్యం కారణంతో మరణించాలన్న వార్త ఆలస్యంగా తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని నేను రామన్నపేట డివిజన్ సిపిఐ (ఎం) పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పటి నుండి నాకు ఇబ్రహీం సుపరిచితుడని అనేక రకాల ప్రజా సమస్యల వార్తలను ఆయన ప్రచురించారని ఆయన తెలిపారు. ఆయన మరణం జిల్లా పాత్రికేయ రంగానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో నిబద్ధతతో పని చేశారని, ఒకరు వార్తా అంశము ఆయన దృష్టికి వచ్చిన సందర్భంలో దానిని అనేక కోణాలలో సంబంధిత వ్యక్తులను సంప్రదించి నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాసేవారని ఆయన తెలిపారు. ఒక మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## తుర్కపల్లి వీధుల్లో ఏకాదశి నగర సంకీర్తన

ప్రజాపక్షం/తుర్కపల్లి: తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త బృందం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామంలోని గ్రామపురవీధులు తిరుగుతూ, హరే రామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పారం నగేష్, కందుకూరి అమర్నాథ్, మడిగే వెంకటస్వామి, గని ముక్కుల వెంకట చారి, ఆకుల సిద్ధులు,పాములజంగయ్య పాల్గొన్నా రు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా తోటి స్నేహితులు

ప్రజాపక్షం/బీబీనగర్ :23 మండలం జైనపల్లి గ్రామానికి చెందిన మొరిగాడి నరేష్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో నరేష్‌తో కలిసి పదో తరగతి చదివిన 200203 బ్యాచ్కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. నరేష్ కుమారుడు శ్రేయన్స్ పేరుపై రూ.1,09,000 పిపిఎఫ్ చేయించి, సంబంధిత బాండ్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న వారి సేవాభావాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో దొడ్డి మహేష్, నక్కిర్తి రమేష్, గాండ్ల రవి, డబ్బేటి ఐలయ్య, తంతరపల్లి నరేష్, దూసరి మహేష్, అరిగే పోచయ్య, జెల్ల దర్శన్, గంగరి గణేష్, 2002–03 బ్యాచ్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫారాల కుట్టింపుతో మహిళలకు ఉపాధి



(మొదటి పేజీ తరువాయి)

### ఒక్కో జతకు రూ.75.. మహిళలకు భారీ ఆదాయం

యూనిఫారం కుట్టినందుకు ప్రతి జతకు రూ.75 చొప్పున ఎస్‌హెచ్ జి మహిళా టైలర్లకు చెల్లిస్తున్నారు. రెండు జతలకు కలిపి దాదాపు 1,69,510 యూనిఫారాల కుట్టింపునకు మొత్తం రూ .1,27,13,250 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని 658 మంది ఎస్‌హెచ్‌జి మహిళా టైలర్లు ఆదాయంగా పొందనున్నారు. ఇందుకు సంబంధించిన నిధులను ప్రభుత్వం ఇప్పటికే జిల్లాకు విడుదల చేసింది.

### రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ యూనిఫారాల పంపిణీ

జిల్లాలోని 55 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 22,189 మంది విద్యార్థులకు యూనిఫారాలు అందించాల్సి ఉంది. ఇందులో 6,346 మంది బాలురు, 15,843 మంది బాలికలు ఉన్నారు. కెజిబివి పాఠశాలలకు రెండు జతల వస్త్రం అందగా,వాటి యూనిఫారాల కుట్టింపు పూర్తి చేసి పాఠశాలలకు అందించారు. మిగిలిన రెసిడెన్షియల్ పాఠశాలలకు అందిన ఒక జత వస్త్రంతో యూనిఫారాలు కుట్టించి పంపిణీ చేశారు. మరో జతను సెప్టెంబర్ 15లోపు విద్యార్థులకు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.



మహిళా సాధికారతకు మరో అడుగు :డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి యూనిఫారాల కుట్టింపు పనులను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా విద్యార్థుల సంక్షేమం,మహిళల ఆర్థిక సాధికారత అనే రెండు లక్ష్యాలను జిల్లా యంత్రాంగం ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తోందని డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి తెలిపారు.స్థానికంగానే ఉపాధి లభించడంతో మహిళలు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు తమ వృత్తి నైపుణ్యాలను మరింతగా వినియోగించుకునే అవకాశం పొందుతున్నారు.విద్యార్థులకు సమయానికి నాణ్యమైన యూనిఫారాలు అందించడంతో పాటు,మహిళల చేతులకు నిరంతర ఉపాధి కల్పించేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సెప్టెంబర్ 9న వరంగల్ జాతీయ సమావేశం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: సమాజంలో జరుగుతున్న కుల, మత విపక్షతను రూపుమాపేందుకు భవిష్యత్ కార్యాచరణ కోసం సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగబోయే జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కొల్లా శివ మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జిఓస్ భవన్‌లో ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.ఎంఆర్‌పిఎస్ 33 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ జాతి చిరకాల స్వప్నమైన ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత మందకృష్ణ మాదిగదేనని అన్నారు.జాతిని అభివృద్ధి వైపు,అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం వైపు నడపడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరుగుతున్న సంస్థాగత నిర్మాణం జిల్లాలో జరుగుతున్న నేపథ్యంలో ఈ జిల్లాలోని అన్ని నూతన మండల కమిటీలను సంపూర్ణంగా పూర్తి చేసుకొని యువ నాయకత్వంతో సమావేశానికి తరలిరావాలని కోరారు. ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఎస్‌పి రాష్ట్ర సమన్వయ కర్త జానకి రామ్ చౌదరి,తాజా మాజీ జిల్లా అధ్యక్షులు బక్కరం శ్రీనివాస్ మాదిగ,మేడి శంకర్ మాదిగ,కోమిరె స్వామి మాదిగ,బొజ్జ దేవయ్య మాదిగ,పోలేని యాదయ్య మాదిగ,మదుపు శ్రీనివాస్ మాదిగ,బొజ్జ చిన్న మాదిగ, ఎర్రసాని గోపాల్ మాదిగ,ఏర్పుల వెంకటయ్య మాదిగ,ఏడుకొండలు మాదిగ,చింత శివశంకర్ మాదిగ,నల్లగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'మల్లీనాథ శతకం' పుస్తకావిష్కరణ



ప్రజాపక్షం/సూర్యాపేట (తుంగతుర్తి) : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త, కవి, పండితుడు, జ్యోతిష్య సిద్ధాంతి, పంచాంగ కర్త, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత హరికిషన్ 120 సీసా పద్యాలతో రచించిన మల్లీనాథ శతకను ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ మర్యాదలతో ధర్మపదం నందు పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈయన గతంలో ఎర్రన అనే కలం పేరుతో సుమారు 20కుపైగా రచనలు చేశారు. నాలుగు శతకాలు, రెండు ఖండ కావ్యాలు కొన్ని పారాయణ గ్రంథాలు, మరికొన్ని విమర్శనాత్మకమైన విశ్లేషణాత్మకమైన గ్రంథాలను రచించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీశైల మహాత్మ్యము పేరుతో ఆలయ చరిత్ర, చారిత్రక నేపథ్యం, భక్తుల విశ్వాసాలు, నమ్మకాలు, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి మహిమలు, శివ దీక్షాపరుల విషయాలు, చెంచులు, కోయలు భక్తి ప్రపత్తులు, శ్రీకృష్ణదేవరాయలు, శివాజీ, ప్రతాపరుద్రుడు లాంటి రాజులు కట్టించిన కట్టడాలు ఇత్యాది విషయాలతో పాటుగా సామాజిక సమస్యలను కూడా శివునికి నివేదించుకునే క్రమంలో 120 సీస పద్యాలతో మల్లీనాథ శతకం రచించారు. ఈ పుస్తకాన్ని శ్రీశైల మల్లికార్జున స్వామికే అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయనను వేద పండితులు ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పిఆర్‌ఓ శ్రీనివాసరావు, ప్రముఖ కవి దోరవేటి చెన్నయ్య, వర్ధమాన సినీనటి సీతాంజలి, వేద పండితులు సత్యబ్రహ్మచారి, తుంగతుర్తి సాహితి వేదిక అధ్యక్షులు గుండెగాని శ్రీనివాస్, గడ్డం కృష్ణారెడ్డి, ఆలకుంట్ల లింగయ్య, ఎర్ర యశ్వంత్ రాయి పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ప్రజాపక్షం/తుర్కపల్లి :మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పోతరాజు నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతునీ దశ దిన కర్మ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యం,గ్రామ పంచాయతీ 5వ వార్డు సభ్యులు గుంటి రాజు యాదవ్ 2000 రూపాయలను కలిపి మృతుని కుటుంబ సభ్యులకు స్థానిక సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు ధ్యాన బోయిన నవీన్ గార్ల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,వార్డు సభ్యులు,గుంటి రాజు యాదవ్,కొడారి పావని పరమేష్, ధ్యాన బోయిన రాణి పోచయ్య,పాల సంఘం చైర్మెన్,నాయకులు గుంటి ఆంజనేయులు, గొప్ప కొండల్ రెడ్డి, దోన కొండ రాజు,చంద్రయ్య, నాయకులు,కరుణాకర్, భగవంతు, నర్సయ్య, ప్రవీణ్,లక్ష్మీ , లక్ష్మీ నర్సయ్య,మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## చిన్ననాటి మిత్రుల ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రామన్నపేట :ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కడారి నరసింహ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా వారి చిన్ననాటి స్నేహితులు(ఎస్ఎస్‌సి1996–97) అందరూ కలిసి రూ.64,000 వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తవు టం పాండు,రవ్వ అశోక్ కుమార్,జిల్లాల శ్రీనివాస్,రాధారపు మల్లేశం,దొంత దామోదర్,మల్లెబోయిన గణేష్,చెవ్వ యాదగిరి,సింగన బోయిన దామోదర్, నల్ల రమేష్,నక్క వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/అడ్డగూడూరు:మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో ఇటీవల మరణించిన వల్లంభట్ల వేణు, పొన్నాల వెంకన్న కుటుంబాలను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే మందుల సామేలు పరామర్శించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబాలకు మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంఘబంధ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/మేళ్లచెరువు: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సంఘబంధ భవన నిర్మాణాలు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ భూక్యా స్వామి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యతిరాజాపురం తండాలో 10 లక్షల రూపాయల వ్యయంతో సంఘబంధ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొట్టు పద్మసైదేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి గోరుగంటి దీప్తి, నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సౌభ్రాతృత్వం కోసం రక్తదానం చేయాలి రాజయోగిని శకుంతల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫోటో నెం:23 నల్లగొండ 12మానవాళి శ్రేయస్సు, విశ్వ మానవ సౌభ్రాతృత్వం కోసం ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని బ్రహ్మకుమారి సంస్థ రాజయోగిని శకుంతల కోరారు. సమాజంలో ఇతరులకు సహాయపడే గుణం అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో సుమారు 80 మంది రక్తదాతలు పాల్గొని రక్తాన్ని విరాళంగా అందజేశారు. దాతలకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామ్మోహన్, ప్రకాష్, ప్రసాదరావు, మదన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేవల్లిలో వానలు కురవాలని ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నాంపల్లి:** ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగా కురవకపోవడంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ఆదివారం మండలంలో రేవెల్లి గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ అలాగే వరుణ దేవునికి గంగాజలంతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు కురవక పంటలు సరిగా పండక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వర్షాలు కురిసి గ్రామం పచ్చగా ఉండి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పూజలు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సంవృద్ధిగా కురవాలని 30న వరద పాశం...

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వర్షాలు సంవృద్ధిగా కురవాలని రైతులు బాగుపడాలని ఈనెల 30వ తేది ఆదివారం ఉమ్మడి మైనంపల్లి గ్రామాలకు చెందిన రైతులు గ్రామస్తులు అందరు కలిసి పాండవుల బండ వద్ద వరద పాశం పోసి, గ్రామ దేవతలకు పూజలు చేయుటకు నిర్ణయం తీసుకున్నట్లు మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ తెలిపారు. ఆదివారం మైనంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అంబటివానిగూడెం సర్పంచ్ హరికృష్ణ, శక్రుతండా సర్పంచ్ మోహన్‌లాల్, పరిసర గ్రామాల పెద్ద మనుషులు కలిసి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## నేర రహిత సమాజం కోసం కృషి చేస్తాం:డిఎస్‌పి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి నేర రహిత సమాజం కోసం కృషి చేస్తామని నల్లగొండ డిఎస్‌పి కె శివరాం రెడ్డి పేర్కొన్నారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయటానికి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 18వ వార్డులో ఏర్పాటుచేసిన 20 సీసీ కెమెరాలను ఆదివారం టూ టౌన్ సీఐ కె ఆదిరెడ్డి,ఎస్‌ఐ సైదాబాబులతో కలసి డిఎస్‌పి శివరాం రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీను సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు.

## ఉచిత బ్యూటిషియన్ కోర్సు శిక్షణకు ఆహ్వానం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** స్వయం ఉపాధి పొందేందుకు నిరుద్యోగ మహిళలకు దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం) ఆధ్వర్యంలో ఉచితంగా బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మేనేజర్ రేఖల మమత తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పదో తరగతి వరకు చదువుకున్న 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు ఈ ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. కోర్సు కాలవ్యవధి 30 రోజులు ఉంటుందని, మొదటి విడతలో కేవలం 25 మంది మహిళలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జనరల్ వర్గానికి చెందిన మహిళలు, ఒంటరి మహిళలు, వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన వారు, దివ్యాంగ మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ అర్హత పత్రాల జిరాక్స్ ప్రతులతో జిల్లా కేంద్రంలోని వికాస కేంద్రంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతులు సెప్టెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించిన పూర్తి సమాచారం, ఇతర వివరాల కోసం 7660022517, 08682244416 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. మహిళలు సొంత కాళ్లపై నిలబడేందుకు ఇటువంటి ఉచిత శిక్షణ కోర్సులు ఎంతో దోహదపడతాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికులందరూ ఒకే తాటిపైకి వచ్చి ఐక్యంగా పోరాడినప్పుడే న్యాయమైన సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని బీఆర్‌టీయూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుండిగల్ అంజయ్య, పట్టణ అధ్యక్షుడు ఐల వెంకన్న గౌడ్‌లు తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ భవనంలో బీఆర్‌టీయూ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికల మహాసభ వైభవంగా జరిగింది. సమావేశంలో వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రైవర్లు, ఆపరేటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఐక్య కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. రైస్ మిల్లుల్లో పనిచేసే శ్రామికులకు సరైన వేతనాలు, సమయానికి బోనస్‌లు ఇప్పించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించేందుకు కార్మిక సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్‌టీయూ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా నల్లమోతు సిద్ధార్థ, అధ్యక్షుడిగా పట్టం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ పాషా, కోశాధికారిగా వెలగపూడి వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కులుకుల దశరథ, జమ్మి గుంపుల సుధాకర్, భీమిరెడ్డి వెంకట రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎం.భూపతిరావు, జి.ఈశ్వరరావు, ఎస్కే గౌస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కులుకుల సైదులు, భారీ అశోక్, ఎం.నాగరాజు, పులి కరుణాకర్, కంపసాటి నాగరాజులతో కలిపి మొత్తం 31 మంది ప్రతినిధులతో పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## 1000 కోట్ల రూపాయలు కేటాయించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ఎస్సీ కార్పొరేషన్‌ను గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేశాయని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు విమర్శించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో కెవిపిఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశురాములు అధ్యక్షతన నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ నేడు తలలేని మొండెంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ప్రభుత్వం తక్షణమే 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్‌కు జీవం పోయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువశక్తి పేరిట 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నా రుణాలు అందించలేదని పేర్కొన్నారు. గతంలో 100 రకాల స్కీములు అమలు చేసి ఉపాధి చూపేవారని, ప్రస్తుతం బడ్జెట్ కేటాయింపులు లేక విలవిలలాడుతోందని వివరించారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు లేకపోవడంతో అమ్మకం, కొనుగోలుతో పాటు సేద్యం చేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. అసైన్డ్ భూముల పట్టాల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామని చెప్పారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల ఎక్స్ గ్రేషియాలు, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరుణ యాగం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వరుణ యాగం నిర్వహిస్తున్నట్లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్ బజార్‌లో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ సోమవారం ఉదయం 9 గంటల నుంచి సహస్ర ఘటాభిషేకం, వరుణ యాగం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి తాగు, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశముందన్నారు. కరువు ముప్పును నివారించి రైతాంగాన్ని ఆదుకోవాలని శివాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ విరాట పర్వ పారాయణం, వరుణ హోమం, రుద్ర హోమం, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు మరియు సహస్ర ఘటాభిషేకం చేపట్టనున్నట్లు వివరించారు. పట్టణ ప్రజలు, భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యాగం నిర్వహణకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ బండారు కుశలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోళ్ళ రామశేఖర్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మబ్బు ఫౌండేషన్

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ అలి, అనంతారం గ్రామానికి చెందిన మారబోయిన శ్రీకాంత్‌లు అనారోగ్యంతో మరణించడంతో మానవ సేవే మాధవ సేవా అనే నినాధంతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ. 5016ల చొప్పున రెండు కుటుంబాలకు రూ. 10,032లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు వినోద్‌కుమార్, కాళీ మంజుల ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆంజనేయులు, గిరి, వెంకటయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ నాగరాజు, అలీమ్, ఫౌండేషన్ సభ్యులు పరశురాములు, సురేష్, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈ నెల 26న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే గురువందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్,రేణికుంట్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు.ఆదివారం తపస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయిలో గురువందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.జ్ఞాన సంపదకు నిలయమైన గురువు గొప్పతనాన్ని, గురువు ఔన్నత్యాన్ని చాటడానికి నిర్వహిస్తున్న ఈ గురువందనం కార్యక్రమంలో జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న గురువులను సంఘాలకు అతీతంగా సన్మానించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, జిల్లా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## చలో హైదరాబాద్‌కి తరలి వెళ్లిన ఉద్యోగ ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీస్ విధానం రద్దుకోసం ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి యూనియన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా నుండి ఉద్యోగ ఉపాధ్యాయులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే సీపీస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం తీసుకుని వస్తానని చెప్పి అధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఆ విషయాన్ని విస్మరించిందన్నారు.వివిధ మార్గాల ద్వారా జిల్లా నుండి 3000 మంది ఉపాధ్యాయ ఉద్యోగులు చలో హైదరాబాద్ కి వెళ్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి అందుగుల విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి శాగంటి రోహిణి,జిల్లా మహిళా కార్యదర్శి సుచరిత,జిల్లా మహిళా కార్యదర్శి రేణుక, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు భిక్షం,నాయకులు సోమనాథ్,గురిజ మహేష్,హేమంత్ , శ్రీనివాస్,సంపత్,శైలజ,జ్యోతి,శాంతమ్మ లు పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిన్నాయగూడెం

**ప్రజాపక్షం/తిప్పర్తి:** తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నాయగూడెంలో ఆదివారం శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో అన్ని కులాల ఐకమత్యంతో బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని,మంచి వర్షాలు పడి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామంలోని ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చింతకుంట్ల మధు, బైరగోని శ్రీనివాస్,మధుకర్ రెడ్డి, చింతకుంట్ల రవి,బత్తుల సోమరాజు,ఆడెపు సైదులు,భైరవుని కృష్ణ,సతీష్,బచ్చయ్య,పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు ఎత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## ట్రిబ్యునల్ కోర్టు స్టేను అమలు చేయాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ మండలం నేలపట్ల చేనేత సోసైటీ సహకార ఎన్నికల్లో చైర్మన్‌గా ఎన్నికైన పిల్లలమర్రి శ్రీనివాస్ ఎన్నిక పై ఈ నెల 5వ తేదిన తెలంగాణ సహకార ట్రిబ్యునల్ కోర్టు స్టే ఇచ్చింది.పిల్లలమర్రి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం ఉన్న కూడా నిబంధనలకు విరుద్ధంగా పోటీ చేశారని సోసైటీ డైరెక్టర్లు తడక పారిజాత,పిల్లలమర్రి కిరణ్,గంజి శ్రీనివాస్,తడక కోటేశ్వర్ లు ట్రిబ్యూనల్ కోర్టును ఆశ్రయించారు.విచారించిన కోర్టు శ్రీనివాస్ ఎన్నికపై స్టే విధించింది.ఈ స్టేను చేనేత మరియు జౌళి శాఖ అధికారులు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని శనివారం కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ట్రిబ్యూనల్ కోర్టు స్టే ఇచ్చిన కూడా జాతీయ జెండావిష్కరణ,చేనేత సోసైటీ జెండా ఎగరవేయడంతో పాటు చేనేత వెబ్‌సైట్‌ను సోసైటీ కార్యాలయంలో ఆవిష్కరించినట్లు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు.ఇప్పటికైనా అధికారులు కోర్టు స్టేను అమలు చేయాలని పత్రిక ప్రకటనలో కోరారు.

## జిపిఎస్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో గంగమ్మతల్లి పండుగ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని జాన్‌పహడ్ రోడ్డులో ఆదివారం గంగమ్మ తల్లి పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఆటో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పండుగ సందర్భంగా ఆలయ పరిసరాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సర్పంచ్ ఉప్పతల రవి, ఉప సర్పంచ్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, బొమ్మకంటి సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/మునగాల:** మండలపరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో యశోధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు శుభకార్యాలకు, గ్రామ అవసరాలకు యశోధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టరేట్ నరాల రుక్మారావు ఆధ్వర్యంలో ఉచితంగా మంచినీటిని అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రామప్రజలకు ఒక క్యాన్ మినరల్ వాటర్ ఐదురూపాయలకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల వెంకటేశ్వరరావు, వేనేపల్లి రమేష్‌బాబు, కుమ్మరి వెంకన్న, రోలింగ్ శ్రీను, రణబోతు పిచ్చిరెడ్డి, లింగరాజు పాల్గొన్నారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ముందుగా యాగశాలలో మహాపూర్ణాహుతి నిర్వహించిన అర్చకులు స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేణుగోపాలాచార్యులు పవిత్రోత్సవముల వైభవాన్ని భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్‌గోష్ఠి భక్తబృందం, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం



**ప్రజాపక్షం/కోదాడ:** బోనాల పండుగ సందర్భంగా కోదాడ పట్టణంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో కొలుచుకోవడం మన సంస్కృతి ఎంతో విశిష్టమైన సంప్రదాయమని అన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు కోదాడ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన గృహంలోకి అడుగుపెట్టిన మార్కెట్ కమిటి చైర్మన్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నూతన గృహప్రవేశం చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గృహంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. తన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, నాయకులు కుందమల్ల శేఖర్, షేక్ అబ్దుల్ కరీం, కేశవులు, ఎల్గూరి వెంకటేశం, పందిరి మల్లేష్, కెక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉద్యోగులతో కలిసి బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్తులో ఆర్థిక భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుయ్యాని ప్రసాద్, సతీష్ మౌనిష్ వర్మ, వంశీ, సతీష్, జోష్ణ, పుష్పలత, శైలజ, సరిత, సునీత పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మేరామా తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, ధరావత్ వీరన్న నాయక్‌లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు నాగు నాయక్ అధ్యక్షతన కడవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ చెట్టుకొకరు, పుట్టకొకరుగా ఉన్న లంబాడీలను ఐక్యం చేసి సమాజంలో ఉన్నతంగా జీవించాలని చైతన్యం చేసిన మహనీయులు సేవాలాల్ మహారాజని గుర్తు చేశారు. అనాదిగా వస్తున్న లంబాడీల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను నేటి తరానికి అందించి ముందుకు కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు వస్త్రం నాయక్, రెడ్య నాయక్, ఫుల్‌సింగ్ నాయక్, పోరియా నాయక్, వెంకన్న నాయక్, రవి నాయక్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## నాంచారమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీ నాంచారమ్మ తల్లి ఆశీస్సులు ప్రజంలదరిపై ఉండాలని ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మొరిశెట్టి లక్షాది ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీనాంచారమ్మ తల్లి బో నాల పండుగకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్ర జలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలన్నారు. భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ను నిర్వహిస్తున్న భక్తులకు, ఆలయ కమిటి సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీ డర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, దేవస్థానం కమిటి చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ కుంభం రాజేందర్, కౌన్సిలర్లు మన్నెం అరుణ మల్లేష్, ఈద ప్రవీణ్, నాగుల వాసు, బండారు మంగమ్మ, నాయకులు కుంభం రేణుక, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రామాపురంలో బోనాలు



**ప్రజాపక్షం/నేరేడు-చర్ల:** మున్సిపాలిటి పరిధిలోని రామాపురంలో ఆదివారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గ్రామదేవత ముత్యాలమ్మకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే నైవేద్యాలు సిద్ధం చేసుకున్న మహిళలు బోనాలను అందంగా అలంకరించి నెత్తిన పెట్టుకుని మేళతాళాలతో ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని అమ్మవారికి బోనాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నాల వేడుకల్లో ఎస్ఐ గోపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి శేఖర్, కొదమగుండ్ల నాగరాజు, చందమళ్ల వెంకన్న, లక్ష్మయ్య, సామ సురేష్, శివనేని విజయ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్ వలంటీర్‌గా వెంకటభవాని

**ప్రజాపక్షం/చివ్వెంల :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక మేరా యువ భారత్ సంస్థ పరిధిలో జాతీయ యువజన దళం పథకం కింద మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన వెంకట భవాని యువ వాలంటీర్‌గా ఎంపికయ్యారు. నల్లగొండ జిల్లా యువజన అధికారి కార్యాలయంలో ఎంపిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ వికసిత్ భారత్ సాధనలో భాగంగా స్థానిక యువతను ఏకం చేయడం, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య అవగాహన సదస్సులు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో విస్తృతం చేయడమే తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆమె ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ అనూష, విబికె ఝాన్సీ, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## సోమయ్య మరణం పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/అర్వపల్లి :** వల్లపు సోమయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండలంలోని కోడూరు గ్రామ సర్పంచ్ వల్లపు అవిలమ్మ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వల్లపు సోమయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన భౌతిక కాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబీకులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. ఆయన వెంట వ్యవసాయ కమీషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, డిసిసి సెక్రటరీ ఇందుర్తి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ తల్లి బోనాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రావణమాసం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డు జుమ్మి చెట్టు బంగారు మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి కొత్తకొండలో బోనం వండుకొని శోభాయాత్రగా అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోత్కూరి సందీప్, తిరందాస్ శ్రీనివాస్, పరెడ్డి ఉపేందర్, చెరుకు శ్రీనివాస్, దేశగాని మనోహర్, అనంతుల వెంకన్న, వనమ వెంకన్న, పున్నయ్య, కృష్ణ పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో శ్రీశ్రీశ్రీ నాంచారమ్మ తల్లి బోనాల పండుగకు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంభం రాజేందర్, బైరు శైలేందర్, మన్నెం అరుణ మల్లేష్, ఈద ప్రవీణ్, కుందమల్ల శేఖర్, షేక్ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

## గ్రామస్తుల స్వచ్ఛంద శ్రమదానం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని అజిలాపురం గ్రామంలో ఆదివారం గ్రామస్తులు స్వచ్ఛ ందంగా శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని మురికి కాల్వలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని,ఈగలు,దోమలు వాలి గ్రామ ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మూగజీవాల దాహార్తి కోసం ఏర్పాటు చేసిన తొట్లను కూడా శుభ్రం చేసి నీళ్లు నింపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేఘావత్ చందు నాయక్, లాలూ నాయక్,వెంకట్ రెడ్డి,కృష్ణ, ముద్దం వెంకటయ్య, అనంతరెడ్డి, రాములు, సాయిరెడ్డి, సై దులు, పెం టయ్య, సత్త య్య, శ్రీశైలం, జగన్, రా జేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/డిండి:** తిప్పల్‌నేని గౌరారం గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ ం ఆదివారం ఆలయ కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజినేని వెంకటేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, రవీందర్ రావు, శ్రీనివాస్‌రావు, వెంగల్‌రావు, వెంకట్, అనిల్, ఆంజనేయులు, లక్ష్మ ణ్, శ్రీనివాస్, రమేష్, శ్రీను, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సింహా పునర్నియామకం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొల్లు నర్సింహా యాదవ్ రెండవసారి నియమితులయ్యారు.తనపై నమ్మకంతో ఈ బృహత్తర బాధ్యతను పునరుద్ధరించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలోని రైతాం గ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు. తన పునర్నియామకానికి సహకరించి, నిరంతరం ప్రోత్సహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పక్కీరు రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులకు, తోటి కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన కోర్సులు,విధానాలతో విద్యకు మరింత చేరువ : డాక్టర్ బి. ధర్మ నాయక్

**ప్రజాపక్షం/నల్లగొండ :** విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు,విద్యా విధానాలను అమలు చేస్తోందని ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.ఆదివారం నల్లగొండ రీజినల్ కేంద్రంలో అధ్యయన కేంద్రాల కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మ నాయక్ మాట్లాడారు.2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా,సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వివిధ కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేకపోయిన వారికి ఓపెన్ యూనివర్సిటీ విద్య ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు ధర్మ నాయక్ తెలిపారు. నూతన కోర్సుల ద్వారా ఉద్యోగ,స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు.అదేవిదంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా రిజిస్ట్రార్ ఎల్‌వికె రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న వారికి చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే టీసీఎస్,ఐకాన్ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్,రాశి, విహబ్ వంటి సంస్థలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుర్తుచేశారు.ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ,పీజీ అడ్మిషన్లు అత్యధికంగా ఉంటాయని,ఈ ఏడాది కూడా అడ్మిషన్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, మహిళ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ రాజారామ్ అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు శ్రీకాంత్,మహేష్ పాల్గొన్నారు.

## నిబద్ధతతో కష్టపడితే ఫలితం సంభవం




**ప్రజాపక్షం/కోదాడ:** నిబద్ధతతో నిజాయితీగా కష్టపడితే ఫలితాలు సంభవిస్తాయని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలంగాణ పోలీస్ అకాడమి డిప్యూటి డైరెక్టర్, మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి పేర్కొన్నారు. ఆదివారం సిసిరెడ్డి విద్యాలయంలో ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు నాగర్కర్నూలు వట్టెం వద్ద ఉన్న వరవస్తు క్రియేటివ్ పౌండేషన్ ఉచిత హస్టల్ వసతి శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ఉద్యోగాలు ఉచితంగా శిక్షణ ఇప్పించేందుకు చొరవ తీసుకున్న కక్రం చారిట్రబుల్ పౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డిని ఆయన అభినందించారు. నిరుపేద ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు ఇది ఒక వరం లాంటిదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సొంతగడ్డపై మమకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. నిరుపేద వర్గాలకు తమవంతు సహకారం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ సదస్సులో విశ్రాంత ఉపాధ్యాయులు ముత్తవరపు రామారావు, సిసిరెడ్డి విద్యాలయ ప్రిన్సిపాల్ జ్యోతి కక్రం చారిట్రబుల్ సభ్యులు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** సెప్టెంబర్ 9న వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి దళితరత్న బిర్రు మహేంద్ర అన్నారు. ఆదివారము మండల కేంద్రంలో రహదారి బంగ్లాలో జరిగిన ఎమ్మార్పీఎస్ స్థానిక సంస్థల పునర్నిర్మాణంలో భాగంగా మండల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల అధ్యక్షులు పొట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిర్రు మహేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ సాధనలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నామని ఆయన నాయకత్వంలో రాబోవు రోజుల్లో రాజ్యాధికార సాధన కోసం కలిసికట్టుగా పనిచేసి కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు ఈ మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యం గా భావించి సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల దేవేందర్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు గోస్కొండ మహేష్ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సోమవారం శంకర్, మద్దూర్ జంగయ్య, మద్దూర్ నర్సింగరావు, పొట్ట నవీన్ కుమార్, దేవరకొండ రమేష్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవమానాలను అధిగమించి.. తరాలకు స్ఫూర్తిగా నిలిచిన యాదయ్య

### దళితవాడ నుంచి పోస్ట్‌మాన్‌గా ఎదిగి ఆదర్శంగా నిలిచిన బరిగెల యాదయ్య



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కష్టాలు,అవమానాలు, సామాజిక వివక్షను ఎదుర్కొంటూనే విద్యను ఆయుధంగా మలుచుకుని తన జీవితాన్ని తీర్చిదిద్దుకున్న పోస్ట్‌మాన్ బరిగెల యాదయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు.దళితవాడలో పుట్టి అనేక అవరోధాలను అధిగమించి తాను చదువుకోవడమే కాకుండా తన తర్వాతి తరాలకు విద్య ప్రాధాన్యతను చాటిచెప్పిన యాదయ్య జీవితం ఆదర్శనీయమన్నారు.ఆదివారం నల్లగొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో బరిగెల శ్రవణ్ కూమర్,వంశీదాస్‌లు కలసి రాసిన బరిగెల యాదయ్య జీవిత చరిత్ర అనుబంధాల వారధి పుస్తకాన్ని ఆవిష్కరించారు.సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ల ఆనంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను జీవితాంతం ఆచరణలో పెట్టిన కార్యశీలి యాదయ్య అని కొనియాడారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ముందుకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ జీవకవి మునసు వెంకట్ మాట్లాడుతూ ఇలాంటి జీవిత చరిత్రలు దళితవాడల్లోని యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని అన్నారు.కష్టాలను అధిగమించి ఉన్నత స్థాయికి ఎదిగిన వారి జీవితాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు డాక్టర్ పగడాల నాగేందర్, రచయిత భూతం ముత్యాలు,శీలం భద్రయ్య, మహమ్మద్ హసేన్,బండారు శంకర్,సిలివేరు లింగమూర్తి,దాసరి శ్రీరాములు,డాక్టర్ సాగర్ల సత్తయ్య, జిల్లా మహేందర్,పందిరి శ్యాంసుందర్,కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు కుక్కడపు ప్రసాద్




**ప్రజాపక్షం/కోదాడ:** కార్మిక, కర్షక ఉద్యమాల్లో తనదైన పాత్రపోషిస్తూ పేదల పక్షపాతిగా పేరుపొందిన గొప్ప పోరాటయోధుడు కుక్కడపు ప్రసాద్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు అద్యక్షతన జరిగిన కుక్కడపు ప్రసాద్ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణ అభివృద్ధితో పాటు, వివిధ రంగాల కార్మిక వర్గాన్ని సమీకరించి వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముల్కలపల్లి రాములు, కొటగిరి వెంకటనారాయణ, పల్లె వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, జుట్టుకొండ బసవయ్య, వట్టెపు సైదులు, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, రంగారావు పాల్గొన్నారు.

## కోదాడలో ముత్యాలమ్మ పండుగ



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి బోనం ఎత్తుకుని పట్టువస్త్రాలు, నైవేద్యం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళ్లలా ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఎర్నేనికుసుమ వెంకటరత్నంబాబు, వైస్ చైర్మన్ దేవరం మల్లీశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ తల్లి పండుగ బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పువాయిదాల్య మధ్య దేవాలయంకు చేరుకుని మొక్కులు చెల్లించి,ప్రత్యేకపూజలు నిర్వహించారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## దివ్వెల శ్రీను దాతృత్వం గొప్పది

**ప్రజాపక్షం/నడిగూడెం:** గ్రామాలలో దాతల సహకారం చాల గొప్పదని సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన దివ్వెల శ్రీను కనకదుర్గ దంపతుల సహకారంతో గ్రామంలోని వైకుంఠదామం నందు బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వైకుంఠదామంను అన్ని హంగులతో సుందరీకరణ చేయుటకు దాతల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, సుధీర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.